यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు
ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలియపరచడమేమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద తనఖా / ఛార్జిలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తుల **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు** (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనము చేసుకొనబడినవి, వాటిని సెక్యూర్డ్ క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & ఎక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము** + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.28.02.2024 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

దర్శి బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ షాహిర్ | సంప్రదించవలసిన ఫోన్ నెం.9533435678

1) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1. మెస్సర్స్ శ్రీ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ, దర్శి, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు సెక్రటరీ మరియు కరస్పాండెంట్, శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, పత్తం వీధి, దర్శి. 2. శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, తండ్రి : ఇ.బ్రహ్మారెడ్డి - సెక్రటరీ & కరస్పాండెంట్ చిరునామా : ఇ.సి.ఆర్. మోడల్ గ్రామం, చింతలపాలెం రోడ్, దర్శి-523247. 3. శ్రీ మూలే గోపాల్ రెడ్డి, తండ్రి : రత్తయ్య, ట్రెజరర్, చిరునామా : 14-215/1, అద్దంకి రోడ్, ఆటో నగర్, దర్శి-523247. 4. శ్రీ ఇస్తలమూడి రాజారామిరెడ్డి, తండ్రి : ఇ.బ్రహ్మారెడ్డి, ప్రెసిడెంట్, చిరునామా : 14-185, పూచలమొట్ట, అద్దంకి రోడ్, దర్శి. 5. శ్రీ ఇస్తలమూడి బ్రహ్మారెడ్డి, తండ్రి : సుబ్బారాయుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-185, పూచలమొట్ట, అద్దంకి రోడ్, దర్శి. 6. శ్రీమతి ఇస్తలమూడి రమణమ్మ, భర్త : ఇ.బ్రహ్మారెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-185, పూచలమొట్ట, అద్దంకి రోడ్, దర్శి. 7. శ్రీమతి మూలే శ్యామల, భర్త : మూలే గోపాల్ రెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-215/1, అద్దంకి రోడ్, ఆటో నగర్, దర్శి-523247. 8. శ్రీమతి ఇస్తలమూడి రాగలత, భర్త : ఇస్తలమూడి చెన్నారెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : ఇ.సి.ఆర్. మోడల్ గ్రామం, చింతలపాలెం రోడ్, దర్శి-523247. 9. శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, తండ్రి : సుబ్బారాయుడు - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : ఇ.సి.ఆర్. మోడల్ గ్రామం, చింతలపాలెం రోడ్, దర్శి-523247. 10. శ్రీమతి కొమరనేని మాధవి హరిత, భర్త : శ్రీ ఇస్తలమూడి రాజారామిరెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-185, పూచలమొట్ట, అద్దంకి రోడ్, దర్శి. 11. శ్రీ రావి సూరిబాబు, తండ్రి : శ్రీ రామారావు ...

బకాయి మొత్తం : తేది. 31.12.2023 నాటికి రూ.8,81,11,580/- ...

రిజర్వు ధర : రూ.4,40,10,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.44,01,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.4,41,000/-

రిజర్వు ధర : రూ.43,00,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.4,30,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.43,000/-

రిజర్వు ధర : రూ.36,45,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,64,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.37,000/-

రిజర్వు ధర : రూ.39,37,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,93,700/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.40,000/-

రిజర్వు ధర : రూ.96,57,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.9,65,700/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.97,000/-

రిజర్వు ధర : రూ.64,64,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.6,46,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.65,000/-

రిజర్వు ధర : రూ.39,88,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,98,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.40,000/-

రిజర్వు ధర : రూ.84,89,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.8,48,900/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.85,000/-

ఐటమ్ నెం.2 : దర్శి, చింతలపాలెం రోడ్డు, సర్వే నెం.726/5బి వద్ద ఈసీఆర్ మోడల్ విలేజ్ లోని సుమారు 238.33 చ.గ.లు విస్తీర్ణం గల ప్లాటు నెం.433 సెమీ-అర్బన్ ఆరంభిక రెసిడెన్షియల్ ఖాళీ స్థలము తనఖాలో ఉన్న టైటిల్ డీడ్స్ ప్రకారం శ్రీమతి మూలే శ్యామల, భర్త : ఎమ్.గోపాల్‌రెడ్డి, నివాసం : దర్శి వారికి చెందిన ఆస్తి. (దర్శి ఎస్ఆర్ఓ. నందు రిజిష్టర్ సేల్ డీడ్ తేది.16-07-2015 నాటి డాక్యుమెంట్ నెం.3931/2015 ప్రకారం) హద్దులు : తూర్పు : ప్లాటు నెం.438 యొక్క స్థలము-ఈవైపున 33 అడుగులు, దక్షిణం : ప్లాటు నెం.434 యొక్క స్థలము - ఈ వైపున 65 అడుగులు, పడమర : 33 అడుగులు రోడ్డు - ఈ వైపున 33 అడుగులు, ఉత్తరం : ప్లాటు నెం.432 యొక్క స్థలము- ఈ వైపున 65 అడుగులు.

ఐటమ్ నెం.3 : దర్శి, చింతలపాలెం రోడ్డు, సర్వే నెం.726/5బి వద్ద ఈసీఆర్ మోడల్ విలేజ్ లోని సుమారు 238.33 చ.గ.లు విస్తీర్ణం గల ప్లాటు నెం.434 సెమీ-అర్బన్ ఆరంభిక రెసిడెన్షియల్ ఖాళీ స్థలము తనఖాలో ఉన్న టైటిల్ డీడ్స్ ప్రకారం శ్రీమతి మూలే శ్యామల, భర్త : ఎమ్.గోపాల్‌రెడ్డి, నివాసం : దర్శి వారికి చెందిన ఆస్తి. (దర్శి ఎస్ఆర్ఓ. నందు రిజిష్టర్ సేల్ డీడ్ తేది.16-07-2015 నాటి డాక్యుమెంట్ నెం.3931/2015 ప్రకారం) హద్దులు : తూర్పు : ప్లాటు నెం.437 యొక్క స్థలము-ఈవైపున 33 అడుగులు, దక్షిణం : ప్లాటు నెం.435 యొక్క స్థలము - ఈ వైపున 65 అడుగులు, పడమర : 33 అడుగులు రోడ్డు - ఈ వైపున 33 అడుగులు, ఉత్తరం : ప్లాటు నెం.433 యొక్క స్థలము- ఈ వైపున 65 అడుగులు.

...

ఐటమ్ నెం.8: దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈసీఆర్ మోడల్ విలేజ్, ప్లాట్ నెం.439లో సర్వే నెం.726/5బి వద్ద 288.88 చ.గ.ల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ సదాన ఖాళీ స్థలం యొక్క టైటిల్ డీడ్ శ్రీమతి మూలే శ్యామల భర్త: ఎమ్.గోపాల రెడ్డి, నివాసం : దర్శి (దర్శి సబ్ రిజిష్ట్రార్ ఆఫీసులో గల అమ్మకపు దస్తావేజు నెం.3931/2015, తేది.16.07.2015 ప్రకారం) గారికి చెందినది. హద్దులు: తూర్పు: 40 అడుగుల రోడ్డు-ఈ వైపు 35.9 అ., దక్షిణం: ప్లాట్ నెం.438 యొక్క స్థలం - ఈ వైపు 93.9 అ., పడమర: ప్లాట్ నెం.432 యొక్క స్థలం - ఈ వైపు 33 అ., ఉత్తరం: ప్లాట్ నెం.440 యొక్క స్థలం - ఈ వైపు 80.1 అ.

రిజర్వు ధర : రూ.80,80,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.8,08,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.81,000/-

కోర్టు స్ట్రీట్ బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ బి. శ్రీనివాస రావు | సంప్రదించవలసిన ఫోన్ నెం. 9494346101

4) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీ కాజా పవన్ కుమార్, తండ్రి. కాల శంకరరావు, డి.నెం.37-1-409/42, కొత్త డి.నెం.26-43-142, ఫ్లాట్ నెం.302, లాస్య ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, భాగ్యనగర్, 4వ లైను, 6వ క్రాస్ రోడ్, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర. 2) శ్రీ కాజా శ్రీ అఖిలక్ష్మి ప్రసన్న, భర్త. పవన్ కుమార్, డి.నెం.37-1-409/42, కొత్త డి.నెం.26-43-142, ఫ్లాట్ నెం.302, లాస్య ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, భాగ్యనగర్, 4వ లైను, 6వ క్రాస్ రోడ్, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర. సహ-హామీదారులు : శ్రీ నాగం సత్యనారాయణ, తండ్రి. బ్రహ్మానందం, డి.నెం.34-1-34, ఏనుగు చెట్టు దగ్గర, ఉప్పర నాగయ్య వీధి, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.

బకాయి మొత్తం : తేది.31.03.2023 నాటికి రూ.25,66,026.35 పై (అక్షరాల ఇరవై ఐదు లక్షల అరవై ఆరు వేల ఇరవై ఆరు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే) వర్తించిన వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్లు మరియు ఖర్చులతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, ఒంగోలు, 6వ క్రాస్ రోడ్డు, భాగ్యనగర్, 4వ లేన్, డి.నెం.37-1-409/12ఎ దగ్గర, బ్లాక్ నెం.3, వార్డు నెం.6, సర్వే నెం.7, ... 435.55 చ.గ.లలోని 43.50 చ.గ.లు ... "లాస్య ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ నందు 2వ అంతస్తులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.302 శ్రీ కాజా పవన్ కుమార్ గారికి చెందినది. మొత్తము స్థలం హద్దులు : తూర్పు : ... -56 అడు., దక్షిణం : ... గారి ఆస్తి-70 అడు., పడమర : 40 అడు. వెడల్పు రోడ్-56 అడు., ఉత్తరం : ... గారి ఆస్తి-70 అడు. ఫ్లాట్ హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : వరండా, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.32,82,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,29,000/- | బిడ్ పెంపుదల : రూ.33,000/-

కందుకూరు-1 బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ సుమిత్ మోహన్ ప్రసాద్ | సంప్రదించవలసిన ఫోన్ నెం. 8250853571

5) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీ ఏవి శ్రీధర్ (ఋణగ్రహీత), తండ్రి: వెంకట సుబ్బయ్య, డి.నెం.10-2-100, 10 వ వార్డు, ఆర్‌డిఓ. ఆఫీస్ రోడ్డు, కందుకూరు (పట్టి & పోస్టు), ప్రకాశం జిల్లా, ఆం.ప్ర., 2. శ్రీ ఏవి వెంకట శేషయ్య (సహ-ఋణగ్రహీత), తండ్రి: వెంకట సుబ్బయ్య, డి.నెం.10-2-100, 10 వ వార్డు, ఆర్‌డిఓ. ఆఫీస్ రోడ్డు, కందుకూరు (పట్టి & పోస్టు), ప్రకాశం జిల్లా, ఆం.ప్ర., 3. శ్రీమతి ఏవి జయమ్మ (హామీదారుడు), భర్త: శ్రీధర్, డి.నెం.10-2-100, 10 వ వార్డు, ఆర్‌డిఓ. ఆఫీస్ రోడ్డు, కందుకూరు (పట్టి & పోస్టు), ప్రకాశం జిల్లా, ఆం.ప్ర..

బకాయి మొత్తం : తేది: 03.01.2024 నాటికి రూ.3,94,379/- (అక్షరాలా మూడు లక్షల తొంభై నాలుగు వేల మూడు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) వర్తించిన వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్లు మరియు ఖర్చులతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ఆం.ప్ర, ప్రకాశం జిల్లా, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, ఆర్‌డిఓ. ఆఫీసు రోడ్డు, డి.నెం.10-2-99 ... సర్వే నెం.621/1 ... 41.069 ... 328.552 ... 1146 ...

రిజర్వు ధర : రూ.71,23,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.7,12,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.72,000/-

మార్కాపూర్-2 బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ మాలెపల్లి శివకుమార్ రెడ్డి | సంప్రదించవలసిన ఫోన్ నెం. 8553851234

6) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : ...

బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ.1,40,45,644/- ...

రిజర్వు ధర : రూ.72,23,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.7,22,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.73,000/-

రిజర్వు ధర : రూ.32,37,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,23,700/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.33,000/-

రిజర్వు ధర : రూ.72,01,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.7,20,100/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.73,000/-

7) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : ...

బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ.15,68,940/- ...

రిజర్వు ధర : రూ.15,15,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,51,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.16,000/-

కందుకూరు-2 బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ కె గోపన్న | సంప్రదించవలసిన ఫోన్ నెం.8500055633/7780606021

8) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : ...

బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ.18,79,160/- ...

రిజర్వు ధర : రూ.22,46,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,24,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.23,000/-

9) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : ...

బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ.15,10,299/- ...

రిజర్వు ధర : రూ.7,80,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.78,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.8,000/-

10) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : ...

బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ.17,08,981/- ...

రిజర్వు ధర : రూ.27,15,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,71,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.28,000/-

11) ఋణగ్రహీత/తనఖాదారు : ...

బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ.24,07,058/- ...

రిజర్వు ధర : రూ.7,00,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.70,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.7,000/-

12) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : ...

బకాయి మొత్తం : తేది.31.12.2023 నాటికి రూ.28,61,544/- ...

రిజర్వు ధర : రూ.6,00,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.60,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.6,000/-

(మిగతా IIవ పేజీలో)

స్వేచ్ఛగా ఎదగనిద్దాం



శాస్త్రీయ నృత్యం చేస్తున్న చిన్నారి

● మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం
● ముగిసిన పిల్లల పండుగ బాలోత్సవం



చిన్నారులు తయారు చేసిన మట్టి బొమ్మ

ఒంగోలు టౌన్: పిల్లలను చదువుల పేరుతో బంధించకుండా స్వేచ్ఛగా ఎదగనిద్దామని, అప్పుడు వారిలో దాగి ఉన్న నైపుణ్యాలు వెలికి వస్తాయని శాసనమండలి మాజీ ఎమ్మెల్యే విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక పీవీఆర్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన పిల్లల పండుగ ప్రకాశం బాలోత్సవం ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు దేశానికి అత్యంత విలువైన సంపదలాంటి వారని, సరైన మార్గంలో వారిని ఎదగనిస్తే అద్భుతాలు సృష్టిస్తారని చెప్పారు. పిల్లల్లో శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రశ్నించేతత్వం కలిగిన పిల్లలు భవిష్యత్తు రాణిస్తారని మంగమ్మ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏవీ పుల్లారావు చెప్పారు. మన విద్యావిధానంలో పెను మార్పులు రావాల్సిన అవసరం ఉందని అమరావతి బాలోత్సవాల నిర్వాహకులు డీవీ రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రేడ్‌లు, ర్యాంకులు విద్యార్థుల ప్రతిభకు కొలమానం కాదని ఆనంద్ గ్రానైట్ అధినేత కోదండపాణి చెప్పారు. బాలోత్సవాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఎక్కువగా భాగస్వామ్యం చేసి ప్రోత్సహించాలని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ రాధిక సూచించారు. రెండు రోజుల పాటు జరిగిన ప్రకాశం బాలోత్సవాలు ఘనంగా ముగిశాయి. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది పిల్లలు ఈ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటపాటలతో అలరించారు. మట్టి బొమ్మలు చేసి ఔరా అనిపించారు. మాతృభాష తెలుగుతో పాటుగా ఇంగ్లిషు, ఉర్దూ భాషల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ ప్రదర్శించారు. పద్యభావాలను విడమర్చి చెప్పడం, అడిగిన వెంటనే ఇంగ్లిషు పదాలకు స్పెల్లింగులను చెప్పడంలో ఉపాధ్యాయుల మెప్పు పొందారు. జానపద, శాస్త్రీయ నృత్యాలతో కనువిందు చేశారు. రెట్టించిన ఉత్సాహంతో దేశభక్తి గీతాలు పాడి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ సభ్యులు కె.సుబ్రహ్మణ్యం, ఓ.వీరారెడ్డి, అబ్దుల్ హై, తిరుపతయ్య, నరసింహారావు, దామా శ్రీనివాసరావు, కేఎఫ్ బాబు, ఉమామహేశ్వరి, వినోద్, లక్ష్మీనారాయణ, యువీ రామరాజు పాల్గొన్నారు.



బాలోత్సవం ముగింపు సభలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బాల సుబ్రహ్మణ్యం



ఉత్సాహంగా కోలాటం ఆడుతున్న విద్యార్థినులు



సాంస్కృతిక ప్రదర్శనలు తిలకిస్తున్న విద్యార్థినులు

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వలసలు

● శానంపూడి గ్రామానికి చెందిన 5 కుటుంబాల చేరిక
● పార్టీ కండువాలు కప్పిన మంత్రి సురేష్



సింగరాయకొండ మండలం పాకలలో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పిన మంత్రి ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): టీడీపీకి చెందిన శానంపూడి గ్రామానికి చెందిన 5 కుటుంబాలు శనివారం వైఎస్సార్ సీపీలోకి చేరాయి. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో పాకలలో జరిగిన కార్యక్రమంలో శానంపూడి ఎస్సీ కాలనీకి చెందిన తగరం తిరుపాలు, రావినూతల కొండయ్యతో పాటు 5 కుటుంబాలు పార్టీలో చేరాయి. వీరికి మంత్రి సురేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో టీడీపీ వారిని ఎమ్మెల్యే స్వామి టీడీపీలో చేర్చుకుంటూ వైఎస్సార్ సీపీ వారిని చేర్చుకున్నట్లు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలతో మైండ్‌గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. వాస్తవానికి శుక్రవారం శానంపూడి గ్రామం ఎస్సీ కాలనీ నుంచి 45 కుటుంబాలు వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీలో చేరినట్లు ప్రచారం చేసుకున్నారని వాస్తవానికి వారిలో 5 కుటుంబాలు తప్ప మిగిలిన వారంతా టీడీపీ వారేనని ఆరోపించారు. మిగిలిన వైఎస్సార్ సీపీకి చెందిన 5 కుటుంబాల వారిని ప్రలోభపెట్టి పార్టీలోకి చేర్చుకుంటున్నారని తరువాత వారు తప్పు తెలుసుకుని వైఎస్సార్ పీపీలో చేరారని ఆయన వివరించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వైఎస్సార్ సీపీ బలంగా ఉందని రాబోయే ఎన్నికల్లో కొండపి గడ్డపై వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, గోళ్లమూడి సుందరరామి రెడ్డి, మసనం వెంకట్రావు, సర్పంచ్ బల్లికూర బ్రహ్మయ్య, ఆదిపోగు కొండయ్య, మాదాల శంకర్, మాదాల నారాయణ, పంతగాని నరసింహారావు, ఆదిపోగు చిన్నా, రావినూతల అంకయ్య, ఎస్. బాలయ్య, బల్లికూర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నరశింహస్వామి ధర్మప్రచార శోభాయాత్ర

● శోభాయాత్ర ప్రారంభించిన మంత్రి సురేష్



స్వామి వారి శోభాయాత్ర రథాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): పాత సింగరాయకొండ శ్రీ వరాహలక్ష్మీ నరశింహస్వామి దేవస్థానంలో శనివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభివృద్ధి పనులు, గోశాల గురించి మంత్రి సురేష్‌కు ఆలయ కమిటీ ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు, ఈవో పీ కృష్ణవేణి వివరించారు. శనివారం నుంచి 10 రోజుల పాటు గ్రామాల్లో జరిగే శ్రీ వరాహ లక్ష్మీనరశింహస్వామి ధర్మ ప్రచార శోభాయాత్ర ప్రారంభం సందర్భంగా మంత్రి సురేష్ స్వామి వారి ఉత్సవ విగ్రహాల పల్లకి మోసి స్వయంగా శోభాయాత్ర రథంలో ఉత్సవ విగ్రహాలను ఉంచారు. తరువాత జెండా ఊపి శోభాయాత్ర ప్రారంభించారు. ఈఓ కృష్ణవేణి మాట్లాడుతూ 10 రోజుల పాటు ప్రతి గ్రామంలో శోభాయాత్ర జరుగుతుందని, సాయంత్రం స్వామివారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహిస్తామని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌ను అర్చకులు ఆలయ సాంప్రదాయంతో ఆశీర్వచనాలు చేశారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము, రాష్ట్ర మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి రాపూరి ప్రభావతి, ఎంపీటీసీ ఝాన్సీ, ఆలయ కమిటీ సభ్యులు ఆదిపోగు మాలకొండయ్య, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, మసనం వెంకట్రావు, మట్టా సుబ్బారావు, స్వాములు, చుక్కా కిరణ్‌కుమార్, హనుమంతరావు, సుదర్శి వెంకట్రావు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం

● రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున



మల్లవరంలో గ్రామస్తులు, నాయకులతో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

మద్దిపాడు: జగనన్నే మళ్లీ సీఎం అని వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున అన్నారు. శనివారం మద్దిపాడు మండలంలోని మల్లవరం గ్రామంలో నాయకులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎదుర్కోలేని చంద్రబాబు.. బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి అమిత్ షా కాళ్లపై పడ్డారని విమర్శించారు. గతంలో బీజేపీని తిట్టిన చంద్రబాబు.. ఇప్పుడు కాళ్లు పట్టుకుని బతిమాలుకుంటున్నారని, ఎన్ని సీట్లు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. సొంతంగా పోటీ చేయలేని పరిస్థితి టీడీపీలో నెలకొందని ఎద్దేవా చేశారు. అయినా ప్రజలు ఆ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. టీడీపీ మునిగిపోయే నావ అని, దానిలో ఉన్నవారు మేలుకుని బయటకు వెళ్లిపోతే వారికి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని, లేకపోతే రాజకీయంగా సమాధి అవుతారని స్పష్టం చేశారు. గత ఎన్నికలలో కేవలం 23 సీట్లకు పరిమితమైన టీడీపీ.. రాబోయే ఎన్నికలలో అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నా ఒక్క డిజిట్‌కు మాత్రమే పరిమితమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైనాట్ 175 అంటుంటే.. రాజకీయ ప్రత్యర్థులు బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాజకీయంగా టీడీపీ భూస్థాపితం కావడం తథ్యమని ఆయన అన్నారు. ప్రజలు మంచి చేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటారని, ఎవరు మేలు చేస్తారో వారికి బాగా తెలుసని అన్నారు. మీ కుటుంబాలలో మేలు జరిగిందంటేనే నాకు ఓటు వేయండని అడిగిన దమ్మున్న ముఖ్యమంత్రి మన జగనన్న అన్నారు. ప్రజల సంక్షేమం కాంక్షించే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుని రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని నెలకొల్పుదామని మంత్రి మేరుగు పిలుపునిచ్చారు. తనను సంతనూతలపాడు ఇన్‌చార్జిగా నియమించారని, ఈ ప్రాంతానికి కొత్త కావడం వలన నాయకులు, ప్రజలతో పరిచయం చేసుకోవడానికి వచ్చానని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తాను తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటానని అన్నారు. ముందుగా మల్లవరం గ్రామం ఎస్సీకాలనీ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, సీనియర్ నాయకులు గుడ్లపాతల రవి, పూనాటి అప్పారావు, పిట్టల ఆంజనేయులు, కృష్ణారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు మూసా రావూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ నారా విజయలక్ష్మి ఎంపీటీసీలు పల్లకి పద్మకుమారి, పైనం ప్రభాకర్, సర్పంచ్‌లు రామాంజనేయులు, అన్వేష్, గ్రామ సర్పంచ్ నారా సుబ్బారెడ్డి, సింగయ్య, హరిబాబు, జయమ్మ, పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వాస్తవాలు దాచి..ప్రభుత్వంపై విషం చిమ్మి..

● ఉద్యోగం రాక ఆత్మహత్య అంటూ..
● మతిస్థిమితం లేని దివ్యాంగురాలి ఆత్మహత్యను ప్రభుత్వానికి ఆపాదించేలా ఈనాడు రాతలు



పోకూరి కుసుమ (30)

జరుగుమల్లి: పచ్చ పత్రిక ఈనాడు ఏ చిన్న సంఘటన జరిగినా ప్రభుత్వానికి ఆపాదిస్తూ అసత్య కథనాలు వండి వార్చడం పరిపాటైంది. వాస్తవాలను కప్పిపుచ్చుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విషం చిమ్ముతూ వ్యతిరేక వార్తలను ప్రచురించడం నిత్యకృత్యంగా మారింది. అందుకు ప్రకాశం జిల్లాలో మతిస్థిమితం లేని ఓ యువతి శుక్రవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంటే ఉద్యోగం రాలేదన్న వేదనతో ఆత్మహత్య చేసుకుందంటూ ప్రధాన సంచికలో వార్తను ప్రచురించడం నిదర్శనంగా నిలుస్తోంది. ఈనాడు వచ్చిన వార్తను చూసి ఆమె కుటుంబ సభ్యులు సైతం అవాక్కయ్యారు. ఈ విషయమై మృతురాలు పోకూరి కుసుమ (30) తండ్రి రామయ్య, ఆమె బాబాయి బ్రహ్మయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ''మా అమ్మాయికి నాలుగేళ్ల నుంచి మతిస్థిమితం బాగా లేదు. ఇప్పటికి నాలుగు సార్లు ఇంటిలో నుంచి వెళ్లిపోయింది. గతంలో ఒకసారి సింగరాయకొండ రైల్వే స్టేషనులో ఆత్మహత్యా ప్రయత్నం చేయబోయింది. అక్కడ ఉన్న రైల్వే పోలీసులు స్పందించి మాకు సమాచారం ఇవ్వడంతో మేము వెళ్లి మా అమ్మాయిని తీసుకొచ్చాం. గతంలో ఒక సారి ఇంట్లో నుంచి 10 రోజులు ఎక్కడికో వెళ్లి తిరిగి వచ్చిందని కుసుమ బాబాయి బ్రహ్మయ్య తెలిపారు. కుసుమ మానసిక పరిస్థితి బాగా లేదని.. అంతే తప్ప మా అమ్మాయి ఉద్యోగం రాలేదని ఆత్మహత్య చేసుకోలేదని కుసుమ తల్లిదండ్రులు తెలిపారు. ఉద్యోగం రాక మనస్థాపంతో ఆత్మహత్య జరిగింది కాదని.. మతిస్థిమితం సరిగా లేక ఆత్మహత్యకు ప్రయత్నించిందన్నారు. ప్రతి రోజు చర్చికి వెళ్తుందని.. ఈ రోజు కూడా చర్చికి వెళ్లిందనే అనుకున్నామని.. అందుకే పట్టించుకోలేదని కుసుమ తండ్రి రామయ్య తెలిపారు.

దేశానికే ఆదర్శంగా గ్రామ సచివాలయ వ్యవస్థ

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి
● తర్లుపాడులో రూ.2.06 కోట్లు, మీర్జపేటలో రూ.1 కోటి విలువైన పనులకు ప్రారంభోత్సవాలు



తర్లుపాడులో సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

తర్లుపాడు: గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలన్న మహాత్మాగాంధీ ఆశయాలను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా సాధించారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని తర్లుపాడులో రూ.2.06 కోట్లు, మీర్జపేటలో కోటి రూపాయలతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటరు, సీసీ రోడ్లు, ఓఆర్ఆర్ ట్యాంకు, ఆర్‌ఓ ప్లాంట్లను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు పాలన మరింత చేరువైందన్నారు. గ్రామాల్లో నెలకొన్న ఏ సమస్యనైనా పరిష్కరించేందుకు సచివాలయాలు కేరాఫ్ అడ్రస్‌లుగా మారాయన్నారు. అవినీతి రహిత పారదర్శక పాలన గ్రామ సచివాలయాల ద్వారా పేదలకు అందుతోందన్నారు. ఇంతటి అద్భుతమైన వ్యవస్థను తీసుకొచ్చి ప్రజలకు సేవచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మీర్జపేట సచివాలయ భవనాల స్థలదాతలు కొండా చిన్నవెంకట సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సన్మానించి అభినందించారు. ముందుగా మీర్జపేట నాయకులు సర్పంచ్ మీరయ్య, రామిరెడ్డి, ఎంపీటీసీ పార్వతీ రమేష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మురారి, పార్టీ బీసీ నాయకులు శేషయ్య, సీనియర్ నాయకులు వెలుగొండారెడ్డి, కాశయ్య తదితరులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం తర్లుపాడు చేరుకుని నూతన గ్రామ సచివాలయం, ఆర్‌ఓ ప్లాంటు, సీసీ రోడ్లు, ఓఆర్ఆర్ ట్యాంకు, ఆర్‌బీకే, నాయుడుపల్లిలోని సీసీరోడ్డును ప్రారంభించారు. స్థానిక నాయకులు ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ పల్లెపోగు వరాలు, ఎంపీటీసీ అంకమ్మ, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, నాయకులు ఎబినేజర్, ప్రభాకర్, నాయుడుపల్లి నాయకులు గాలి పెద్ద వెంకటరెడ్డి, మందటి మల్లికార్జునరెడ్డి, భవనం మహేశ్వరరెడ్డి, మెట్టు వెంకటరెడ్డి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రామిరెడ్డి, మాజీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, ఇన్‌చార్జి ఎంపీడీవో, ఇన్‌చార్జి ఈఓఆర్‌డీ బాలకృష్ణ, పీఆర్ఎఈ శ్రీనివాసరెడ్డి, సచివాలయం ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ ముఖ్యమంత్రి సీఎం జగన్

● మహిళా సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ పెద్ద పీట
● పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్



చెక్కులు అందజేస్తున్న దద్దాల నారాయణ యాదవ్, వైఎం ప్రసాద్‌రెడ్డి తదితరులు

కనిగిరి రూరల్: మహిళల ఆర్థిక, సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం పొదుపు మహిళలకు నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళా అభివృద్ధికి, సాధికారతకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. పాదయాత్రలో ప్రజా సమస్యలు తెలుసుకున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూటికి నూర శాతం అమలు చేసి దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్ నిలిచారని కొనియాడారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించి, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేయాలని కోరారు.

అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన టీడీపీ నేత చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల జిమ్మిక్కులు చేస్తున్నాడని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఘాటుగా విమర్శించారు. టీడీపీ పాలనలో దోచుకో.. దాచుకో.. పంచుకో తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌లు కలిసి ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. చంద్రబాబువి అన్ని ఎన్నిక జిమ్మిక్కు మాటలని.. వాటిని నమ్మి మోసపోవద్దన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేయాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగన్ పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పరిపాలన సాగిస్తున్నట్లు పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు పాలనలో మహిళా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని తీవ్రంగా దుయ్యబట్టారు. మీకు, మీ కుటుంబానికి తన పాలనలో మంచి జరిగి ఉంటేనే ఓటు వేయాలని కోరుతున్న ఏకైక సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక్కడే నన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి కనిగిరిలో దద్దాల నారాయణను ఆశీర్వదించి, జగనన్నను మరలా సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. మోహన్‌రెడ్డి, మాట్లాడుతూ మనమంతా సమష్టిగా పనిచేసి త్వరలో జరగబోయే ఎన్నికల్లో మనలో ఒకడు.. అందరి వాడు అయిన డాక్టర్ దద్దాల నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నాయకులు వైకేపీ ఏపీ కత్తి కళ్యాణ్, కమిషనర్ డానియల్ జోసఫ్, సిద్దారెడ్డి, మెప్మా టీఎంసీ రఘు, నాయకులు కటికల వెంకటరత్నం, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, శ్రీహరిరెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ చేతుల మీదుగా వైఎస్సార్ ఆసరా పథకం నాలుగో విడత రుణమాఫీ చెక్కులను, పట్టణంలోని మెప్మా కింద 516 గ్రూపులకు రూ. 4.49 కోట్లు చెక్కులను, రూరల్ మండలంలోని వైకేపీ కింద 662 గ్రూపులకు రూ. 4.22 కోట్ల చెక్కులను అందజేశారు. తదనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సభలో పొదుపు మహిళా గ్రూపుల సభ్యులు థ్యాంకు సీఎం సార్ అంటూ ప్రదర్శించిన ప్లకార్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెప్మా ఐబీ జి. కల్పన, ఎల్. హెచ్‌ఎస్ జయకుమార్, డీఆర్‌పీ జగదీష్, వైస్ చైర్మన్ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, ఆర్. మాణిక్యరావు, మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీరాం సతీష్, దాసరి పద్మ, పసుపులేటి దీప, ఎస్‌కే ఖాజా, దేవరాజ్, పెన్నా ఏడుకొండలు, షఫీ, నక్కా రామకృష్ణా, జి. అబ్రహం లింకన్, మీరావలి, మన్సూర్, దాదిరెడ్డి మాలకొండా రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాసుల గురవయ్య యాదవ్, మాలీ యాదవ్, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, పి. కోటమ్మ, మూలే గోవిందారెడ్డి, నాగేంద్రారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, మహేంద్రారెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరక్టర్లు, జేసీఎస్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎమ్మెల్యే అన్నా ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాంబాబు దంపతులు

మార్కాపురం: గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా వెంకటరాంబాబు శనివారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో భార్య, కుమారుడు కృష్ణచైతన్యతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ మాజీ చైర్మన్ పెనుగొండ కేశవరావు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యేను జవహర్‌నగర్‌లోని ఆయన నివాసంలో మార్కాపురం సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, పట్టణ, రూరల్ ఎస్సైలు అబ్దుల్ రెహమాన్, వెంకటేశ్వర నాయక్‌లు కలిసి ఘనంగా సన్మానించారు. అలాగే పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు కలిశారు.

ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కోటయ్య



కోటయ్య

పొదిలి: స్థానిక పోలీస్ స్టేషన్ అధికారిగా జి.కోటయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న వెంకట సైదులు బదిలీపై వెళ్ళగా, కోటయ్య బదిలీపై ఇక్కడకు వచ్చారు. శాంతి భద్రతల విషయంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేస్తానని చెప్పారు.

ఆర్టీసీ నూతన సర్వీసు ప్రారంభం



బస్సును ప్రారంభిస్తున్న నాయకులు

కంభం: కంభం నుంచి సంగపేట, రామాపురం, సత్యవోలు గ్రామాల మీదుగా గిద్దలూరుకు ఆర్టీసీ నూతన సర్వీసును శనివారం కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ బస్సు ఉదయం 8 గంటలకు కంభం బస్టాండ్ నుంచి బయల్దేరుతుందని ఆర్టీసీ సిబ్బంది తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, బోగోలు సర్పంచ్ చేగిరెడ్డి పోతిరెడ్డి, కదం శ్రీను, బాషు, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నేషనల్ అథ్లెటిక్స్ మీట్‌కు గురుకుల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సలాం ఖాన్

యర్రగొండపాలెం: స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులు నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే అవకాశం కలిగింది. ఆర్.శివకుమార్ నాయక్, బి.రామస్వామి నాయక్, బి.తేజా నాయక్ అండర్ 16 విభాగంలో అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరిగే జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని వారి కోచ్ డి.రాజు నాయక్ శనివారం తెలిపారు. జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పి.సలాం ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ దయాకర్, పీడీ బ్రహ్మనాయక్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

డీప్‌బోరు ప్రారంభం



డీప్‌బోరును ప్రారంభిస్తున్న సర్పంచ్ హారిక

పెద్దదోర్నాల: మండల పరిధిలోని తిమ్మాపురంలో ఏర్పాటు చేసిన నూతన డీప్‌బోరును మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా నీటి ఇబ్బందులు తలెత్తకుండా డీప్‌బోరును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దర్శనం నాగయ్య, వార్డు సభ్యులు పుల్లారావు, మార్క్, నాయకులు బొగ్గరపు రమేష్, మీనిగ లక్ష్మయ్య, మాండ్ల కాశీరాములు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

పొదిలి: స్థానిక ఆర్టీసీ డిపోకు సంబంధించి ఆదివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం జరుగుతుందని డిపో మేనేజర్ జె.సుందరరావు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ప్రయాణికులు ఫోన్ ద్వారా వారి సమస్యలు, సలహాలు, సూచనలు తెలపాలని కోరారు. పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల, దర్శి, కురిచేడు, దొనకొండ మండలాల ప్రయాణికులు వారి సలహాలు ఇవ్వాలని సుందరరావు కోరారు.

రైతుల అభివృద్ధికి కృషి చేయండి



నూతన కమిటీతో ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, సోదరుడు కృష్ణమోహన్ రెడ్డి

తర్లుపాడు: రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం తర్లుపాడు సింగిల్ విండో సొసైటీ అధ్యక్షునిగా నియమితులైన గొల్లపల్లి మాజీ సర్పంచ్ పార్టీ సీనియర్ నాయకులు యక్కంటి రామిరెడ్డి ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమ కోసం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. అధ్యక్షులుగా ఎన్నికైన రామిరెడ్డి, మెంబర్లుగా ఎన్నికైన తర్లుపాడు వైస్ సర్పంచ్ వెన్న సత్యనారాయణరెడ్డి, గానుగపెంటకు చెందిన బీసీ నాయకులు పోటు గురవయ్యను ఆయన అభినందించారు. అనంతరం ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మురారి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు వారిని సన్మానించారు.

వాల్మీకీ మహర్షి విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ

మార్కాపురం: ఈ నెల 15న జరగనున్న వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ పోస్టరును ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి శనివారం తన నివాసంలో వాల్మీకి సంఘ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈనెల 15న గురువారం ఉదయం 11 గంటలకు విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని ఎమ్మెల్యేకు ప్రతినిధులు వివరించారు. ఎమ్మెల్యే సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి, చెన్నకేశవస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పి. కేశవరావు, పవన్‌కుమార్, ఆరో అదనపు జిల్లా కోర్టు ఏపీపీ బాలూనాయక్, కమిటీ గౌరవ సలహాదారు యం. పోలయ్య, బి. కాశయ్య, మండ్లా రామాంజనేయులు, శ్రీనివాసులు, కాశయ్య, బోగెం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: ఏపీ కేపీ నాగార్జునరెడ్డిని నూతనంగా నియమితులైన తహసీల్దార్ కె. రవికుమార్ శనివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు మంచి సేవలు అందించాలని నూతన తహసీల్దార్‌కు సూచించారు.



ఎమ్మెల్యే కేపీకి బోకే అందిస్తున్న తహసీల్దార్ రవికుమార్

హబీబుల్లా బేగ్ సంస్థ సేవలు అభినందనీయం



మాట్లాడుతున్న జంకె

పొదిలి: హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సంస్థ పేదలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అన్నారు. శనివారం స్థానిక పెన్షనర్‌ల భవనంలో పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ కేవలం పేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో సంస్థ ఏర్పాటు చేసి, కుటుంబ సభ్యుల సంపాదనలో కొంత మేర పేదలకు సాయం అందిస్తున్న సంస్థ చైర్మన్ కరీముల్లా బేగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం దుప్పట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, సీఐ మల్లిఖార్జునరావు, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు ఏ.బాదుల్లా, రిటైర్డ్ డిప్యూటీ డీఈఓ లక్ష్మయ్య, న్యాయవాది షబ్బీర్, మానవత సంస్థ చైర్మన్ మువ్వల పార్థసారధి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జీసీ సుబ్బారావు, జీజేసీ ప్రిన్సిపాల్ తారావాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్షలు



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

మార్కాపురం: డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో జవహర్ నవోదయ విద్యాలయలో 9, 11 తరగతుల్లో ప్రవేశాలకు జరిగిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. శనివారం పట్టణంలోని బాలుర, బాలికోన్నత పాఠశాల, రాయవరం జెడ్పీ, రాయవరం సోషల్ వెల్ఫేర్, జవహర్ నవోదయ విద్యాలయాల్లో జరిగిన పరీక్షలకు పలువురు విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను ప్రిన్సిపాల్ ప్రసన్నకుమార్, పరిశీలకులు జోసెఫ్ సురేష్‌లు పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు హెచ్ఎం చంద్రశేఖర్ తెలిపారు.

నవోదయ పరీక్షకు 305 మంది హాజరు

తర్లుపాడు: నవోదయలో 11వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షలో 408 మంది దరఖాస్తు చేసుకొని 305 మంది పరీక్షకు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ జీఈజీ ప్రసన్నకుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఆస్తి విషయంలో ఘర్షణ

మార్కాపురం రూరల్: మండలంలోని నాగులవరం గ్రామంలో అన్నదమ్ముల మధ్య ఆస్తి కోసం తోడికోడళ్ల ఘర్షణ పడిన సంఘటన జరిగినట్లు రూరల్ ఎస్సై వెంకటేశ్వర నాయక్ శనివారం తెలిపారు. తమ్మిశెట్టి వెంకటరమణ, తమ్మిశెట్టి మల్లీశ్వరుల మధ్య ఆస్తి విషయంలో ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో ఇరువర్గాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా శనివారం ఉదయం పోలీసుస్టేషన్ వద్ద నిందితులను అరెస్టు చేయాలంటూ ధర్నాకు దిగారు. ఎస్సైలు వెంకటేశ్వర నాయక్, రెహమాన్‌లు ధర్నా చేస్తున్న వారికి న్యాయం చేస్తామని తెలిపారు.

నేడు ఆత్మార్పణ దినోత్సవం

గిద్దలూరు రూరల్: పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు వాడకట్ట సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం సీజ్

దర్శి (కురిచేడు): అక్రమంగా పల్నాడు జిల్లాకు రేషన్ బియ్యం తరలిస్తున్నారని ప్రకాశం జిల్లా విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు ఏఎస్పీ బి.భవాని శ్రీహర్షకు అందిన సమాచారం మేరకు అధికారులు రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని శనివారం సీజ్ చేశారు. ఏఎస్పీ భవాని శ్రీహర్ష ఆదేశాల మేరకు అధికారులు మండలంలోని కొత్తరెడ్డిపాలెం పోలేరమ్మ గుడి వద్ద టాటా ఇంట్రా వాహనంలో తరలిస్తున్న 81 బస్తాల బియ్యం, వాహనాన్ని సీజ్ చేశారు. తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి స్థానిక పోలీసుస్టేషన్‌లో అప్పగించారు. తనిఖీల్లో సివిల్ సప్లయి ఈడీటీ అశోక్ కుమార్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు సీఐ రాఘవరావు, ఎస్సై నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

క్రీడాకారులను అభినందించిన తాటిపర్తి

త్రిపురాంతకం: ఆడుదాం ఆంధ్రాలో నైపుణ్యం కనబరిచి జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ అభినందించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద కలిసిన ఆడాదాం ఆంధ్రాలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఆరు విభాగాల్లోని క్రీడాకారులనుప్రత్యేకంగాఅభినందించారు.ఎంపీడీఓ సాంబశివరావు,ఎంఈఓ టి.రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రజల దాహార్తి తీర్చిన తాటిపర్తి

పెద్దారవీడు: మండల పరిధిలోని సుంకేసుల, ఏనుగులదిన్నెపాడు గ్రామాల్లో ప్రజల దాహార్తి తీర్చేందుకు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ట్యాంకుల ద్వారా తాగు నీటిని సరఫరా చేస్తున్నారు. సర్పంచ్‌లు గుడ్డెపోగు రమేష్, బలుసుపాటి లూథియా నాగరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తాటిపర్తి చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన తాటిపర్తి చంద్రశేఖర్ గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చేయాలనే సంకల్పంతో గ్రామంలో ఎంత మేరకు తాగునీరు అవసరమో గుర్తించి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సొంత నిధులు ఇస్తానని సర్పంచ్‌లకు భరోసా ఇచ్చారు. ప్రజలకు దాహార్తి తీర్చేందుకు సర్పంచులు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడంతో తాటిపర్తి చంద్రశేఖర్‌కు ఎంతో రుణపడి ఉంటామని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



సుంకేసులలో నీరు పట్టుకుంటున్న ప్రజలు

పాఠశాల ఆవరణలో ఆక్రమణల తొలగింపు

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని వెలుగువారిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న ఆక్రమణలను శనివారం తొలగించారు. పాఠశాలను కొందరు ఆక్రమించుకొని గేదెల షెడ్లు, గుడిసెలు వేశారు. పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులతో కలిసి కలెక్టర్‌కు గతంలో ఫిర్యాదు చేశారు. సోమవారం ఆక్రమణలు తొలగించాలని అప్పటి తహసీల్దార్ కేవీ ప్రసాద్ ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశారు. నిర్ణీత గడువులోపు ఆక్రమణలు తొలగించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆక్రమణదారులు తొలగింపునకు కొంత సమయం కోరారు. హెచ్ఎం పోలంరెడ్డి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ అమల, వీఆర్వో రమణారెడ్డిల ఆధ్వర్యంలో ఆక్రమణదారులు స్వచ్ఛందంగా శనివారం ఆక్రమణలు తొలగించారు. ఎట్టకేలకు సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



గేదెల షెడ్‌ను తొలగిస్తున్న ఆక్రమణదారులు

మాజీ ఎమ్మెల్యే సాయికల్పనారెడ్డి ప్రత్యేక పూజలు

బేస్తవారిపేట: మండలంలోని సలకలవీడులో రామలింగేశ్వరస్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు చేశారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ మండపారాధన, రుద్రాభిషేకం, ఆంజనేయస్వామికి నాగవల్లి పూజ, లక్ష్మీగణపతి హోమం, కాలభైరవ హోమం, రుద్రహోమం వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పిడతల సాయి కల్పనారెడ్డి విశేష అభిషేకాలు, హోమ పూజల్లో పాల్గొన్నారు.



పూజల్లో మాజీ ఎమ్మెల్యే సాయికల్పనారెడ్డి

దొనకొండలో 37,488 మంది ఓటర్లు

దొనకొండ: మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో 47 పోలింగ్ బూత్‌ల్లో పురుషులు 19,014, మహిళలు 18,474 కలిపి మొత్తం 37,488 మంది ఓటర్లు జాబితాలో నమోదయ్యారు. చందవరం పురుషులు 1844, స్త్రీలు 1698, మొత్తం 3542 మంది ఓటర్లు, పోలేపల్లిలో పురుషులు 1312, స్త్రీలు 1258 కలిపి 2570, లక్ష్మీపురంలో పురుషులు 602, స్త్రీలు 524 కలిపి 1126, దొనకొండ టౌన్‌లో పురుషులు 2428, స్త్రీలు 2628 కలిపి 5056, రుద్రసముద్రంలో పురుషులు 1061, స్త్రీలు 1030 కలిపి 2091, రామాపురంలో పురుషులు 633, స్త్రీలు 604 కలిపి 1237, కొచ్చెర్లకోటలో పురుషులు 1964, స్త్రీలు 1894 కలిపి 3858, భూమనపల్లిలో పురుషులు 548, స్త్రీలు 456 కలిపి 1004, మంగినపూడిలో పురుషులు 939, స్త్రీలు 919 కలిపి 1858, మల్లంపేటలో పురుషులు 1065, స్త్రీలు 978 కలిపి 2043, ఇండ్లచెరువులో పురుషులు 1011, స్త్రీలు 997 కలిపి 2008, వెంకటాపురంలో పురుషులు 699, స్త్రీలు 662 కలిపి 1361, సంగాపురంలో పురుషులు 476, స్త్రీలు 481 కలిపి 957, వద్దిపాడులో పురుషులు 617, స్త్రీలు 573 కలిపి 1190, తెల్లబాడులో పురుషులు 569, స్త్రీలు 540 కలిపి 1109, ఆరవల్లిపాడులో పురుషులు 929, స్త్రీలు 930 కలిపి 1859, పెదన్నపాలెంలో పురుషులు 976, స్త్రీలు 981 కలిపి 1957, గంగదేవిపల్లిలో పురుషులు 1347, స్త్రీలు 1321 కలిపి 2662 మంది ఓటర్లు జాబితాలో నమోదై ఉన్నారు. వీరందరూ ఏప్రిల్ నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లు వేయడానికి అర్హులు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ముండ్లమూరు: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ యూవీ కృష్ణయ్య శనివారం పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని వేముల, కమ్మవారిపాలెం, వేములబండ, రమణారెడ్డిపాలెం, బొప్పూడివారిపాలెం, భీమవరం, ఈదర, పూరిమెట్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లోని వసతులను బీఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఓటు వేసి వెళ్లేందుకు అనువుగా ఉందా లేదా అని పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సదుపాయం ఉండేలా చూడాలని బీఎల్‌ఓలకు సూచించారు. ఆయన వెంట బీఎల్‌ఓలు, సిబ్బంది వెంకటేశ్వర్లు ఉన్నారు.



వేములలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ కృష్ణయ్య

రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలకు తీరనిలోటు

బేస్తవారిపేట: బద్రత లేకుండా ప్రయాణం చేయడంతో రోడ్డు ప్రమాదం జరిగితే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఎస్సై బి.నరసింహారావు అన్నారు. శనివారం మండలంలోని పందిళ్లపల్లె టోల్‌ప్లాజా, బేస్తవారిపేటజంక్షన్‌లో ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ మధ్య కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ లేకపోవడంతో తలకు తీవ్ర గాయాలతోఎక్కువశాతంమరణాలుసంభవించాయని తెలిపారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఓవర్ క్రాస్ చేసేటప్పుడుతగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



దిచక్రవాహన దారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై నరసింహారావు

జగనన్నను తిరిగి సీఎం చేద్దాం



ఆర్యవైశ్య సంఘ నాయకులతో కృష్ణమోహన్‌రెడ్డి

గిద్దలూరు రూరల్: జగనన్నను తిరిగి సీఎంను చేద్దామని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తమ్ముడు కుందూరు కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పొట్టి శ్రీరాముల సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘ నాయకులను ఆయన శనివారం కలిసి మాట్లాడారు. జగనన్న ప్రతినిధిగా తన అన్న నాగార్జునరెడ్డి గిద్దలూరు అభ్యర్థిగా పోటీలో ఉంటున్నాడని, అందుకు ప్రతి ఒక్కరి ఆశీర్వాదం కావాలన్నారు. ఇక నుంచి తాము ఇక్కడే ఉంటూ గిద్దలూరులోని ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయనకు తెలియజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు దమ్మాల జనార్దన్, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం కమిటీ అధ్యక్షుడు గర్రె సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘ నాయకులు పెండెల కిరణ్, శివ, గర్రె చిరంజీవి, వైస్ ఎంపీపీ నోవెల్, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్ బాలిరెడ్డి పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

మార్కాపురం టౌన్: చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్న అంగన్‌వాడీ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన అంగన్‌వాడీ కార్యకర్తల అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు.మోదీ ప్రభుత్వం నిధులివ్వకుండా ఉన్న నిధులను కూడా తగ్గిస్తోందన్నారు. డీకేఎం రఫీ, రూబెన్, రమాదేవీ, సుబ్బమ్మ, మల్లీశ్వరీ, బాలనాగయ్య పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

కొనకనమిట్ల: మండల పరిధిలోని వాగుమడుగు, వద్దిమడుగు, గనివానిపాడులో పోలింగ్ బూత్‌లను ఎస్ఐ మాధవరావు శనివారం తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని మండల పరిషత్ పాఠశాలలు, యూపీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసే బూత్‌లను, అవసరమైన వసతులు గురించి వీఆర్‌ఓలతో చర్చించారు.

ఎమ్మెల్యే అన్నాను కలిసిన గజ్జల కొండ వాసులు



ఎమ్మెల్యే అన్నాను సన్మానిస్తున్న గ్రామస్తులు

మార్కాపురం: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా, ఎమ్మెల్యే అన్నా రాంబాబును నియమించిన సందర్భంగా మండలంలోని గజ్జలకొండ గ్రామ పెద్దలు శనివారం అన్నాను మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలతో సన్మానించారు. ఎమ్మెల్యే అన్నాను కలిసిన వారిలో మోజెస్ జముల్లమూడి, ఆదిమూలపు కర్బిల్, జొన, శేషం సైమన్, జముల్లమూడి నరసయ్య, ఆదిమూలపు ఏసుదాస్, సంపత్, సామ్యూల్, బాషా ఉన్నారు.

ఎమ్మెల్యే అన్నాను సత్కరించిన నాయకులు



అన్నాను సత్కరిస్తున్న నాయకులు

పొదిలి: పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. మార్కాపురంలోని రాంబాబు నివాసంలో కలిసి పూలదండ, శాలువాలతో సత్కరించారు. మార్కాపురం నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్‌గా నియమించి సందర్భాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. గెలుపు కోసం తమ వంతుగా కృషి చేస్తామని నాయకులు తాతా సత్యం చెప్పారు. రాంబాబును కలిసిన వారిలో పార్టీ నాయకులు కొత్తూరి శ్రీనివాసులు, భూమా రమేష్ తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

మార్కాపురం: రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ఏఎస్ నరసింహులు సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం ఆర్టీసీ సిబ్బందితో మార్కాపురంలో ర్యాలీ నిర్వహించారు.

ఘంటసాల పాటలు అజరామరం

మార్కాపురం టౌన్: ఘంటసాల పాటలు అజరామరం అని ప్రముఖ గాయకులు రాయప్రోలు వెంకటేశ్వర్లు, చిత్తూరి రంగనాయకులు అన్నారు. ఈనెల 24న ఘంటసాల వర్ధంతి పురస్కరించుకుని శనివారం పట్టణంలోని సాయి ఫంక్షన్ హాలులో డివిజన్ స్థాయి పాటల పోటీలు నిర్వహించారు. ఎంవీ రమణ, అల్లాభక్ష్, వెంకటేశ్వర్లు, రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవం శ్రేయస్కరం

దర్శి (కురిచేడు): గర్భిణులకు ప్రభుత్వాస్పత్రుల్లోనే ప్రసవం శ్రేయస్కరమని మండలంలోని చందలూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ సురేఖ సూచించారు. ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం 32 మంది మహిళలకు 15 రకాల రక్త పరీక్షలు నిర్వహించారు. సుగర్, బరువు, ఎత్తు, హిమోగ్లోబిన్ పరీక్షలు, బ్లడ్ గ్రూపింగ్ పరీక్ష, మూత్ర పరీక్ష, ఎల్ఎఫ్‌టీ పరీక్ష, ఆర్ఎఫ్‌టీ పరీక్షలు చేశారు. రక్తహీనత ఉన్న గర్భిణులకు ఐరన్ సూక్రోజ్ ఇంజెక్షన్ ఇచ్చారు. ప్రతి గర్భిణి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం జరిగితే తల్లీబిడ్డను క్షేమంగా కాపాడగలమన్నారు. సీహెచ్ఓ దయమని, ల్యాబ్ టెక్నీషియన్ వసంత కుమార్, సుభాషిణి, హెచ్ఈఓ శ్రీనివాసరావు, హెచ్‌వీ రత్నమ్మ, స్టాఫ్‌నర్సు పుల్లరావు, ఉషారాణి, సుభాషిణి పాల్గొన్నారు.



గర్భిణులకు సూచనలు చేస్తున్న వైద్యాధికారి సురేఖ